RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 247 | ఆదివారం, ఫిబ్రవరి 15 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మినారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,


### దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో

## పడేస్తుంది

**ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!**

**అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు**

**ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :**కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు మిగతా2లో...

### హంగ్ మున్సిపాలిటీలపై

## కాంగ్రెస్ నజర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. మిగతా2లో...





**తెలంగాణలో మారుతున్న సమీకరణాలు**

**కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు**

**మంత్రులు, పార్టీ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష**

**ఆయారామ్ గయారామ్‌ల హడావిడి**

**సిఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు**

### ఉన్నంతలో మెరుగైన బడ్జెట్

## అందించాం

**● ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ ● అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ ● బడ్జెట్‌పై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు**



**అమరావతి,ఫిబ్రవరి 14 :** ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ మిగతా2లో...

### కరీంనగర్ మేయర్ పీఠం

## బిజెపిదే

**కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం**

**ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు**

**కేంద్రమంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజెక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం మిగతా2లో...

### అమెరికా ఒప్పందంతో

## రైతులకు తీవ్ర నష్టం

**● వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు ● ఒప్పందంపై భ్రమలు కల్పిస్తున్న ప్రధాని మోదీ ● కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు మిగతా2లో...




### రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు

## కేబినేట్ ఆమోదం

**● అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం**

**● ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ. 1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్ –నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ మిగతా2లో...



మన తెలంగాణ సీనియర్ పాత్రికేయులు, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జి బి. శ్రీనివాస్ అన్న (అమరావతి)దంపతులకు హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది.

ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

# అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

### గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు

### 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు- తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు.దీంతో పాటు హైదరాబాదు పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి- ట్రిమ్బక్ -- పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది. స్టార్టప్ ఇండియా ఫండ్ 2.0 కి 10 వేల కోట్ల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 13.3 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపింది. 2024 లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 1,89,601 కోట్లతో 49 రైల్వే ప్రాజెక్టులకు , రూ. 2,48,053 కోట్లతో 24 జాతీయ రహదారుల ప్రాజెక్టులును కేంద్రం చేపట్టింది. అలాగే రూ. 1,15,406 కోట్లతో 9 మెట్రో ప్రాజెక్టులు, రూ. 7,339 కోట్లతో నాలుగు నూతన ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది.రూ. 1,45,945 కోట్లతో పోర్టు నిర్మాణానికి, రూ. 6,811 కోట్లతో రెండు రోప్ వే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం చేపట్టింది. అలాగే 3 హైడ్రో ప్రాజెక్టులకు గాను బడ్జెట్‌లో రూ. 28,432 కోట్ల నిధులను కేటాయించింది. అంతేకాకుండా రూ. 28,602 కోట్లతో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు అమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజనకు కింద రూ. 5,36,137 కోట్లు కేటాయింపు చేసింది.

# ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- ట్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా అని నిలదీశారు.

వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ÷ార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

# ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

- ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** ఫార్ములా-ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది. కాగా, ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ ఉన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# మల్ రెడ్డి రంగారెడ్డి అబద్ధాలకు అసలైన సమాధానం

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి.**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అబద్ధాలకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అసలైన సమాధానం చెప్పారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లుగా రెండు రూపాయలు కూడా తేలేని ఎమ్మెల్యే రెండు వందల కోట్లు మున్సిపల్ అభివృద్ధికి తెచ్చానని పదేపదే చెప్పడం , ఆర్భాటపు ప్రచారం చేయడం ప్రజలకు నచ్చలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా తీసుకువచ్చిన నిధులతో కూడా పనులు చేయకుండా రెండేళ్లుగా పెండింగులో పెట్టిన ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల ముందు హడావుడి చేసి బోర్లా పడ్డారని ఆయన విమర్శించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఆక్టోపస్ వరకు రోడ్డు విస్తరణ , సెంట్రల్ లైటింగ్ పనులకు 60 కోట్లు , చెరువు కట్ట సుందరీకరణ పనులకు 18.90 కోట్లు , వంద పడకల ఆసుపత్రికి 37.50 కోట్లు , మినీ స్టేడియం నిర్మాణానికి 2.50 కోట్లు , బైపాస్ రోడ్డు నిర్మాణానికి 3.60 కోట్లు , కాలనీలు , బస్తీలలో సిమెంట్ రోడ్లు , డ్రైనేజీల నిర్మాణానికి 20 కోట్లు , చేపల అభివృద్ధి భవనానికి రెండు కోట్లు , ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి 4.50 కోట్లు , సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి 1.50 కోట్లు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంజూరు చేయించారని ఆయన వివరించారు. మంచిరెడ్డి హయాంలో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చెప్పుకున్న గొప్పలు ప్రజలకు రుచించలేదని అన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం , పూల మార్కెట్ వినియోగంలోకి తేవడానికి కూడా ఆలోచన లేదని , వీళ్లు నిధులు తెస్తామంటే నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా నిజాలు మాట్లాడడం , నిజాయితీగా పని చేయడం కాంగ్రెస్ నాయకులు అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీకి ఇంతటి గొప్ప విజయం అందించిన మున్సిపల్ ప్రజలకు , కష్టపడిన కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీపై ప్రజల చల్లని చూపు



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:- కేవలం 15 రోజుల ముందే పార్టీ గుర్తు తీసుకుని మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగిన తెలంగాణ రాజ్యాధికార పార్టీకి ఇంతటి ప్రజాధరణ లభిస్తుందని ఏ రాజకీయ నాయకుడూ ఊహించి ఉండడు, డబ్బు, మద్యం చెలామణి అవుతున్న ఈ కలుషిత రాజకీయాల్లో మా పార్టీ ఒక్క రూపాయి పంచలేదు.. ఒక్క మద్యం సీసా ఇవ్వలేదు అయినా ప్రజలు మా పక్కన నిలబడ్డారు. ఇది కేవలం ఓట్ల సంఖ్య కాదు ఇది ప్రజల నమ్మకం. ఇది అవినీతి రాజకీయాలపై తిరుగుబాటు. ఇది స్వాభిమానానికి మద్దతు. ప్రజల గుండెల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ విత్తనం నాటుకుపోయింది. అది మొలకెత్తింది... ఇప్పుడు అది ఉద్యమంగా మారుతోంది. ఇది చాలదా మా ఉద్యమం ముందుకు దూసుకెళ్లడానికి, ఇది చాలదా నిజాయితీ రాజకీయాలకు బాటలు వేయడానికి, మా పోరాటం ఇంకా ఆగదు, ప్రజల ఆశలు నెరవేర్చే వరకు ముందుకు సాగుతుంది అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీర్మానం మల్లన్న తెలిపారు..

# స్కూలు వార్షికోత్సవములో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

**- ఆదిభట్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.**







(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:- ఇబ్రహీంపట్నం మండలంలోని బొంగులూరు లో ఉన్న ద మాస్టర్ మైండ్స్ స్కూల్లో రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొంగులూరు బ్రాంచ్ విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్న ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని తగిన కృషి పట్టుదలతో మంచి స్థాయికి వెళ్లాలని కొనియాడారు. మాస్టర్ మైండ్స్ స్కూల్ చైర్మన్ డాక్టర్ రాజు సంఘాని మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మంచిన న డవడికతో ఉండాలని చదువులో మంచిగా రానించి మన దా మాస్టర్ మైండ్ స్కూలుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కొనియాడారు. మాస్టర్ మైండ్ స్కూల్ డైరెక్టర్స్ శ్రీధర్ చౌదరి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, డైరెక్టర్ లావణ్య చౌదరి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో తాము మంచిగా ఎదిగిన తర్వాత తమ తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ తెలిపారు . ఈ కార్యక్రమంలో బొంగులూరు మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని తమ యొక్క హర్ష ధ్వనులతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమం ముగింపుగా మాస్టర్ మైండ్ స్కూల్, బొంగులూరు బ్రాంచ్ ప్రిన్సిపల్ విజయ రెడ్డి, మాట్లాడుతూ.. ముఖ్య అతిథులుగా వచ్చిన మా అతిరథ మహారథులకు హృదయపూర్వక నమస్కారాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడానికి సహాయపడిన మా జోనల్ మేనేజర్ మోహన్ కి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా వచ్చిన ఆదిభట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డికి మాస్టర్ మైండ్స్ స్కూల్ చైర్మన్ డాక్టర్ రాజు సంఘానికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇన్చార్జి డైరెక్టర్ శ్రీధర్ చౌదరి ఈ కార్యక్రమాన్ని ముగించారు.

# బిఆర్ఎస్ నాయకునికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:- (ఫిబ్రవరి 15న) ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ దండెం రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారు శనివారం రోజున తెలంగాణ భవిష్యత్ రథసారథి, ఎమ్మెల్యే , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ హరీష్ రావు దండెం రాంరెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**- దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపు.**

**- యాచారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ.**

**- సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలుపడం జరిగింది.**





యాచారం మండలంలో రాస్తారోకో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ విరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను 6 సంవత్సరాల క్రితం 2019, 2020 సంవత్సరాలలో తెచ్చి కార్మిక సంఘాలు ,కార్మిక చట్టాలులేని దేశంగా మార్చాలని కార్మికులని నీరాయుదులను చేసి పెట్టుబడుదారులు, పారిశ్రామికవేతలు, కార్పొరేట్లకు లాభాలు పెంచేందుకు 2025 నవంబర్ 21న లేబర్ కోడ్స్ అమల్లోకి నోటిఫికేషన్ జారీ చేసిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల వల్ల అమలుతో 40 కోట్ల సంఘటిత, ఆసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికి పోయేలా చట్టాలను మారుస్తున్నదని బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్నారు ట్రేడ్ యూనియన్ చట్టం.1926 ప్రకారం యూనియన్లు ఏర్పాటు కార్మికుల హక్కు, ఆ సంఘటి తమయ్యే హక్కు నిరసనలు, సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపుతున్నారని విమర్శించారు. ఉద్యోగ భద్రత పట్ల యజమాన్యాలకున్న అన్ని బాధ్యతలను తొలగించారని విమర్శించారు.హైర్ అండ్ ఫైర్ పద్ధతి తీసుకొచ్చి పర్మినెట్ ఉద్యోగాలకు మంగళం పాడారు. కోర్ యాక్టివిటీ లో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకోవడం చట్టపరం చేశారు. ఫిక్స్ టర్మ్ ఉపాధిని శాశ్వతం చేసింది ఈ విధానవల్ల పెట్టుబడిదారులకు అనేక రేట్లు లాభాలు పెంచేందుకు అవకాశం కల్పిస్తుందని విమర్శించారు.

కార్మికులకు రిటన్స్ మెంట్, లే ఆఫ్ లకు వందమంది కార్మికులు పనిచేసే పరిశ్రమ విజయం యజమాన్యం ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని నిబంధనను ఎత్తివేసి 300 అమ్మలకు పెంచారు. లేబర్ అధికారుల కోరలు పీకి ఫెసిలిటేటర్ గా మార్చి వారిని మధ్యవర్తులుగా రాయబారాలు చేసే అనమాకులుగా నిర్ణయించారు. లేబర్ కోర్టు లను రద్దుచేసి వాటి స్థానంలో పారిశ్రామిక ట్యూబ్యునల్ ఏర్పాటు చేయనున్నారని విమర్శించారు.కనీస వేతనాలు బదులుగా ఫ్లోర్ లెవెల్ కనీస వేతనం అమలు చేయనునట్టు లేబర్ కోడ్ లలో పేర్కొన్నారు కనీస వేతనాలు నిర్ణయానికి ఇప్పటివరకు ఉన్న డాక్టర్ అట్రాయిడ్ సిఫార్సు లు, 1957 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సు లు, 1992 నాటి లాప్టాకోస్ బ్రెట్ కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు తిలోదకాలిచ్చారు. ఈ కోడ్ లో కనీస వేతనం నిర్వచనమే లేదు వేతనాలు ఎలా నిర్ణయిస్తారు చెప్పలేదు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేషనల్ ఫ్లోర్ లెవెల్ వేతనం రోజుకు 178 రూపాయలు, నేల వేతనం 4628 రూపాయలకు తక్కువ కాకుండా ఏ రాష్ట్రంలో ఇవ్వకూడదంటున్నారు. ఇదే అమలు అయితే ప్రస్తుతం కార్మికులు అదనంగా పొందే వేతనాల్లో భారీ కోతలు తప్పవని కార్మికులు జీవించడమే గాహనంగా మారునున్నది అని అన్నారుపని ఎన్ని ఎన్ని గంటలు ఉండాలో ఎప్పుడు విరామం ఉండాలో ఎంత స్ప్రెడ్ పవర్ టైమ్ ఉండాలో ప్రభుత్వమే నిర్ణయిస్తు ఒదని పేర్కొన్నారు మే డేస్ఫూర్తితో పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం యొక్క పోరాట స్ఫూర్తిని నేటికీ కార్మిక వర్గానికి తెలియకుండా చేసే ప్రయత్నాలకు పునుకున్నారు. మన రాష్ట్రం తో పాటు ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో పని దినాన్ని 10 గంటలకు స్ప్రెడ్ ఓవర్ టైంను 12 గంటలకు పెంచుతూ చట్ట సవరణ చేశారని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ లు ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ మరియు ప్రసుతి ప్రయోజనాల వంటి అన్ని ప్రయోజనాలను మింగేస్తున్నారని విమర్శించారు. భవన ఇతర నిర్మాణ కార్మికులకు పని భద్రత పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డు లో పేర్కొన్న పథకాలు ఎలా లభిస్తాయని అంశంలో లేబర్ కోర్సులో నిర్దిష్టమైన ప్రస్తావనే లేదని విమర్శించారు. అలాగే అంగన్వాడి, ఆశ ,మధ్యాహ్న భోజనం ,ఐకెపి, వివోఏ, ఆర్ పి, ఉపాధి హామీ నేషనల్ హెల్త్ మిషన్ లాంటివి స్కీం లల్లో పనిచేస్తున్న వారిని కనీసం కార్మికులు గా కూడా గుర్తించడం లేదని విమర్శించారు . అదేవిధంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సరైన బడ్జెట్ కేటాయించకుండా మహాత్మా గాంధీ పేరును తొలగించి వికాస్ జి రాంజీ పేరు పెట్టాలని ఆలోచన చాలా దుర్మార్గమైన ఆలోచన అని అన్నారు వెంటనే వికాస్ జి రాంజీ పేరును వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో కొనసాగించాలని ఆ పథకానికి సరైన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారుకావున కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వెంటనే 4 లేబర్ కోడ్స్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు కర్షకులు కలిసి దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అలంపల్లి జంగయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు తావునాయక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జంగయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ కుమార్, ధర్మాన గూడెం మాజీ సర్పంచ్ భాషయ్య, కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ జగన్, ప్రజాసంఘాల నాయకులు పీరియాటి వెంకటయ్య, బాల్రాజ్ సత్యం, కందుల శ్రీరాములు, బర్ల మల్లేష్, రమేష్ , సురేష్, సత్యనారాయణ ,జంగారెడ్డి, వినోద్ కుమార్, ఆనంద్, బట్టు జంగయ్య, వెంకట్ రెడ్డి, సాయికుమార్, గణేష్ యూనియన్ల నాయకులు టి కవిత ,మైసమ్మ ,జయమ్మ, అండాలు ,వసంత, శోభారాణి, లలిత ,అలివేలు, యాదగిరి ,డివికె రమేష్ నరేందర్, పద్మ ,నరేందర్ పాల్గొన్నారు.

# శివాలయ భూమి గుడికి మాత్రమే చెందేలా చూడాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:- మేడిపల్లి నక్కెర్త గ్రామంలో పురాతన శివాలయంను పునః ప్రారంభించాలని ఉద్దేశంతో గ్రామంలో శివాలయాన్ని భక్తుల, గ్రామస్తుల కోరిక మేరకు గత వారం రోజుల క్రితం సర్వే నిమిత్తం ఎమ్మార్వో కి శివాలయ భూమిని గుడికి మాత్రమే చెందాలని ఉద్దేశంతో సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యుల నిర్ణయ మేరకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నిన్న గ్రామ సర్పంచ్ వెంటనే గుడిని సందర్శి రేపు జరగబోయే మహాశివరాత్రి సందర్భంగా గ్రామంలో ఉన్న శివాలయాన్ని ప్రతి ఒక్కరు దర్శించుకోవడానికి గ్రామస్తులందరి కోరిక మేరకు ఆ గుడిని శుభ్రం చేసి గుడి చుట్టూ ముట్టు జెసిబి సహాయంతో చెట్లు, రాళ్ళను తొలగించి, మహాశివరాత్రికి అందరికీ అందుబాటులో ఉండే విధంగా పనులు మొదలుపెట్టిన గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపసర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి మరియు పాల్గొన్న నూతన వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులకు, మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు అందరికీ ధన్యవాదములు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## బిఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి కట్టుబడి ఉంది

**- మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:-



తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కొన్ని విషయాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఏర్పడింది. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల అభివృద్ధిని ప్రధాన అజెండాగా పెట్టుకుని పనిచేసింది. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు మౌలిక వసతుల అభివృద్ధి, రైతులకు ఆర్థిక భరోసా, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే అభివృద్ధి పరంగా ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, వంటి పథకాలు లక్షలాది కుటుంబాలకు లాభం చేకూర్చాయి. ఇప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రజలు తమ తీర్పును ఎన్నోసార్లు స్పష్టంగా వెల్లడించారు. విమర్శలు, ఆరోపణలు రాజకీయాల్లో సహజమే అయినా అభివృద్ధి మాత్రమే మా ధ్యేయం. తెలంగాణ గౌరవం, ప్రజల సంక్షేమం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. సామ మహేందర్ రెడ్డి అన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

**- మడుపు రమ్య వేణుగోపాలరావు చైర్మన్ జ్ఞాన సిద్ధ లింగేశ్వరాలయం ఖానాపూర్.**

**- జ్ఞాన సిద్ధ లింగేశ్వర ఆలయము ఖానాపూర్.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:-



ఖానాపూర్ భక్తాగ్రేసర్లకు మనవి అత్యంత పురాతనమైన పవిత్రమైన మహిమాన్వితమైన ఖానాపూర్ లోని జ్ఞాన సిద్ధ లింగేశ్వరాలయం లో శివరాత్రి సందర్భంగా 15వ తేదీ నాడు ఉదయము 7:00 నుండి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించబడుతుంది. అలాగే 10:00 నుండి నవగ్రహ హోమము రుద్రహోమము మరియు గణపతి హోమం నిర్వహించబడతాయి..ఇందులో పాల్గొనాలి అనుకునే భక్తులు ఈ కింది నెంబర్లను సంప్రదించి అభిషేక హోమాలలో పాల్గొనవచ్చు..అలాగే ఎవరైనా స్వామివారి కల్యాణాన్ని నిర్వహి ంచాలనుకుంటే అవకాశం కలదు..ఈ కార్యక్రమాల్లో పాల్గొనేవారు 9949340206, 812141 2361, 8332810206, సంప్రదించి పాల్గొనవచ్చు..అలాగే శివరాత్రి తెల్లారి సోమవారం రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది...ఈ కార్యక్రమానికి సహకరించాలి అనుకునేవారు ధన రూపేనా వస్తు రూపేనా సహకరించవచ్చు,,,అన్ని కార్యక్రమంలో పాల్గొని ఆ బోలా శంకరుని కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నాము..ఓం రుద్రాయ నమః ఓం రుద్ర దేవాయ నమః.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నరాల వెంకటేష్

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:-



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నరాల వెంకటేష్ ని నియమించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నేషనల్ జాయింట్ సెక్రెటరీ వర్ధిరెడ్డి పురుషోత్తం రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాచూరి విజయేందర్ రెడ్డి, నేషనల్ సీనియర్ సెక్రటరీ, రాష్ట్ర కమిటీ సభ్యులు చైతు, కీర్తి, జనార్ధన్ ,మిస్టర్ ,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నరాల వెంకటేష్ మాట్లాడుతూ.. మానవుని హక్కుల కోసం న్యాయం చేయడం కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పని చేయడానికి సంసిద్ధంగా ఉంటానని తెలియజేశారు..

## రాష్ట్ర బడ్జెట్‌పై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) స్పందన

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి కాకినాడ: ఫిబ్రవరి14



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వర ప్రసాద్ గారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడ్జెట్‌లో దళితులు, గిరిజనులు, బీసీలు మరియు అణగారిన వర్గాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు చట్టబద్ధంగా కేటాయించి, వాటిని పూర్తిగా వినియోగించేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, విద్యార్థుల స్కాలర్షిప్‌లు, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు, ఎస్సీ/ఎస్టీ/బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు అవసరమని తెలిపారు.వ్యవసాయం, చిన్న వ్యాపారులు, కూలీ వర్గాలకు ఊరట కలిగించే విధంగా స్పష్టమైన పథకాలు లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ధరల పెరుగుదల నియంత్రణ, ఉపాధి అవకాశాల సృష్టి, విద్య మరియు ఆరోగ్య రంగాలకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ లక్ష్యంగా బడ్జెట్ ఉండాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలకు సిద్ధమవుతామని రాష్ట్ర అధ్యక్షులు హెచ్చరించారూ

## మున్సిపల్ ఎలక్షన్స్ ట్రైలర్ మాత్రమే సినిమా మిగిలే ఉంది

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఫార్వర్డ్ బ్లాక్ స్టేట్ కన్వీనియల్ అంబటి జోజిరెడ్డి, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ప్రెస్ మీట్.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:-






ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ఎక్కడ కూడా నిలబెట్టుకోకుండానే మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలిచింది.ఇక ప్రజలు మాకు గుడి కట్టారంటూ ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్ చాలా చోట్ల మూడు, నాలుగు స్థానాలకు పడిపోయింది. తెలంగాణకు రూపాయి ఇవ్వని బీజేపీ కరీంనగర్ మేయర్ స్థానం తప్ప అన్ని చోట్ల అష్టకష్టాలు పడింది. కానీ ఈ ఎన్నికల్లో మాలాంటి న్యూ ప్లేయర్ ను ప్రజలు ఆదరించారు. త్వరలోనే మేము రాజకీయ పార్టీగా మారబోతున్నామని చెప్పి ఎన్నికల్లో పోటీ చేశాం. సమయం తక్కువగా ఉన్నప్పటికీ మా కార్యకర్తల ఒత్తిడి మేరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తో కలిసి పోటీ చేశాం. ప్రజలు మమ్మల్ని 40 స్థానాల్లో గెలిపించారు. అధికారికంగా 33 స్థానాలు అయినప్పటికీ కొంతమందికి బీ ఫామ్ ఇవ్వటంలో ఇబ్బంది అయ్యింది. అలా మరో ఏడు స్థానాల్లో మా అభ్యర్థులే గెలిచారు. వడ్డెపల్లి లో మాకు క్లియర్ మాన్ డేట్ ను ప్రజలు కట్టబెట్టారు. కానీ కాంగ్రెస్ వాళ్లు ప్రలోభాలు పెట్టి వారిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఛైర్మన్ ఎన్నిక వరకు ఏమీ జరుగుతుందో తెలియదు. అందుకే దాని గురించి మాట్లాడటం లేదు. ఇక నారాయణ్ పేట్ లో మాకు వైస్ ఛైర్మన్ ఆఫర్ చేస్తున్నారు. ఐతే దీనిపై లోకల్ నాయకత్వాన్నే నిర్ణయం తీసుకోమని చెప్పటం జరిగింది. ఇక మున్సిపల్ ఎన్నికల వాతావరణాన్ని తెలంగాణ ఆడబిడ్డగా పరిశీలించి చూస్తే చాలా బాధనిపించింది. గ్రామపంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో చట్టాలను, పరిమితులను ముఖ్యమంత్రి పూర్తిగా ఉల్లంఘించారు. గ్రామ పంచాయితీ ఎన్నికల సమయంలో పట్టణాల్లో, మున్సిపల్ ఎన్నికల సమయంలో గ్రామాల్లో ప్రభుత్వ ఖర్చుతో ప్రచారం నిర్వహించారు. అయినా కూడా ఈసీ పట్టించుకోలేదు. ప్రతిపక్షాలు ప్రశ్నించలేదు. గతంలో మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ తమకు 17 స్థానాలు వచ్చుడే ఎక్కువ అన్నట్లుగా మాట్లాడారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కు 5 శాతం సీట్లు కూడా రాలేదని అంటున్నారు. కాంగ్రెస్ అపొజిషన్ లో ఉన్నప్పుడు ఉన్న స్థానాలతో ఆయన పోల్చుకుంటున్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దానితో పోల్చుకుంటే బీఆర్ఎస్ చాలా స్థానాలు కోల్పోయింది. రాష్ట్రంలో ఇప్పుడు విచిత్రమైన పరిస్థితి ఉంది. కచ్చితంగా మాలాంటి వాళ్లను ప్రజలు స్వాగతిస్తారని నమ్మకం ఉంది. ఈ ముఖ్యమంత్రి నేనే రాజు, నేనే మంత్రి అంటున్నారు. పదేళ్లు ముఖ్యమంత్రి నేనే. నాకు ఆరు నెలలు బోనస్ వస్తుందని చెబుతున్నారు. ముందు రైతులకు ఇస్తామన్న బోనస్ ఇవ్వాలి. అదే విధంగా మంత్రి పదవి ఇవ్వకపోతే సీఎం కుర్చీ లాక్కుంటా అని రాజ్ గోపాల్ రెడ్డి అంటున్నాడు. అందుకే ప్రజలకు ఇచ్చిన హామీలపై ముందు దృష్టి పెట్టాలి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అట్టర్ గా ఫెయిల్ అయ్యింది. ప్రజలకు అల్టర్ నేట్ లేకపోవటంతోనే కాంగ్రెస్ కు ఓటు వేశారు. ఇక మేము రాజకీయ పార్టీగా వస్తామని అనగానే బీఆర్ఎస్ వాళ్లు ట్రోల్ చేయటం మొదలు పెట్టారు. వాళ్లకు ఏ సిర్ఫ్ ట్రైలర్ హై, పిక్చర్ బాకీ హై అని చెబుతున్నా. ఇప్పుడే కారుకూతలు కూయకండి అని హెచ్చరిస్తున్నా. ఉద్యమకారులను మంచి చేయాలని నేను మాట్లాడితే నా మీద ఇష్టమొచ్చినట్లు గా మాట్లాడుతున్నారు. ఇలాంటి అహంకారం తగ్గించుకొని ప్రజల మధ్యలో ఉండకపోతే ఇలాంటి ఫలితాలే వస్తాయి. ఇక కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ అన్నట్లుగా గా నార్త్ లో ఒకరికి ఒకరు సహకరించుకున్నారు. నేను ముందు నుంచి చెబుతున్నట్లుగా బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు ఇది తొలి మెట్టుగా భావించాలి.

ఇక కొత్తగూడెంలో సీపీఐ అడగకుండానే వారికి మద్దతు అని కేటీఆర్ చెబుతున్నారు. గతంలో తోక పార్టీ అని చెప్పిన పార్టీకే ఇప్పుడు బీఆర్ఎస్ తోక పార్టీగా మారింది. సింగరేణిలో కార్మికుల హక్కులు పొగెట్టే విధంగా వ్యవహరించిన వారికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తోంది. అదే విధంగా సాంబశివరావు కాళేశ్వరం విషయంలో అసెంబ్లీలో కేసీఆర్ పై ఆరోపణలు చేశారు.

ఇప్పుడు ఆ పార్టీకి మద్దతివ్వటమంటే కేసీఆర్ పై చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ అంగీకరించినట్లే. పైగా సీపీఐ వాళ్లు కాంగ్రెస్ తో మిలాఖత్ అయి ఉన్నారు. అలాంటి వారికి బీఆర్ఎస్ మద్దతివ్వటమంటే నయవంచనే. సింగరేణి కార్మికుల కోసం జాగృతి, హెచ్ఎంఎస్ మాత్రమే పనిచేస్తోంది. త్వరలో జరగబోయే సింగరేణి ఎన్నికల్లోనూ హెచ్ఎంఎస్, జాగృతి కలిసి పనిచేస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వాళ్లంతా కూడా రేపటి తరం నాయకులు. పార్టీల మాయలో పడి వార్డు సమస్యలను వదిలేయవద్దు. రాజకీయాల్లో రాణించాలనుకునే యువ మిత్రులకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రయోగం లాంటివి. ఆ ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయ ప్రక్రియను తెలుసుకోవాలి. ఎన్నికల్లో చాలా చోట్ల కూడా రీ కౌంటింగ్ పేరుతో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడింది. గెలిపించిన అభ్యర్థులతో పనిచేయించుకోవాల్సిన బాధ్యత ప్రజలదే. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు చూస్తుంటే ప్రజలకు ఏ పార్టీ మీద నమ్మకం లేదని తెలుస్తోంది. అందుకే కొత్త తరహా రాజకీయాలను జాగృతి చేసి చూపిస్తుంది. బీఆర్ఎస్ గతంలో అపొజిషన్ లో ఉన్న కాంగ్రెస్ తో పోల్చుకుంటుంది. అంతకుముందు 90 శాతం మున్సిపాలిటీల్లో గెలిస్తే ఇప్పుడు 16 మున్సిపాలిటీలకు పరిమితమయ్యారు. ప్రజలను ప్రేమను ఎందుకు కోల్పోయారో ఆ పార్టీ నేతలు అర్థం చేసుకోవాలి. పార్టీలో నిన్న, మొన్నటి వరకు కూడా పనిచేసిన వారిని గాలికి వదిలేశారు. నార్త్ తెలంగాణలో బీజేపీకి ఫేవర్ గా బీఆర్ఎస్ పనిచేసింది. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోబోతున్నాయని నేను అంటున్నా. ఉత్తర తెలంగా ణలో గతంలో మంత్రులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు చేతులేత్తేశారు. అసలు ప్రచారం కూడా పెద్ద చేయకుండా బీజేపీకి సహకరించారు. కాంగ్రెస్ తప్పులను ఎత్తిచూపకుండా వదిలేయటంతోనే ఆ పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకుంది.

"అంబటి జోజిరెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ స్టేట్ కన్వీనర్"జాగృతితో కలిసి పోటీ చేసిన మా పార్టీ నేతలను చాలా మందిని ప్రజలు గెలిపించటం సంతోషం. భవిష్యత్ లోనూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, జాగృతి కలిసి పనిచేస్తాయి. వడ్డెపల్లిలో మేము ఉద్యమ సంస్థ జాగృతితో కలిసి పనిచేశాం. వడ్డేపల్లి మున్సిపాలిటీని కలిసే గెలుచుకున్నాం.. దీనిపై దయచేసి మీడియా వాళ్లు కన్ ఫ్యూజ్ చేయవద్దు. కరీంనగర్ లో బీజేపీకి అసలు మెజార్టీ రాలేదు. దాంతో మా పార్టీ వాళ్లకు కండువా కప్పే ప్రయత్నం చేస్తున్నారు. నిన్న రాత్రి బండి సంజయ్ మా వాళ్లను బెదిరించి ఒకరికి కండువా కప్పారు. కానీ వాళ్లు బీజేపీకి వెళ్లలేదు. మాతోనే ఉన్నారు. అసలు ఇప్పుడు బీజేపీ అనేది లేదు. మోడీ, అమిత్ షా ల పార్టీ మాత్రమే ఉంది. బీజేపీ కి కొన్ని నైతిక విలువలు ఉండేవి. ఇప్పుడున్న వారు విలువలను వదిలేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిధిలోని ఒక్క మున్సిపాలిటీని కూడా ఆయన గెలిపించుకోలేదు. 1939 లో సుభాష్ చంద్రబోస్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ను స్థాపించారు. అలాంటి పార్టీ అభ్యర్థులను ఇండిపెండెంట్ అభ్యర్థులని బండి సంజయ్ అంటున్నారు. ఆయనకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అని కూడా తెలియదు. కరీంనగర్ లో బండి సంజయ్ రూ. 30 కోట్లు ఖర్చు చేశారు. లేకపోతే అసలు బీజేపీ ఆ మాత్రం కూడా గెలిచేది కాదు. అంటే ఆ పార్టీ ఓడిపోయినట్లే. ఒక్క పైసా ఖర్చు చేయకుండానే ప్రజలు మాకు 40 సీట్లు ఇచ్చారు. మేము కూడా బీజేపీ మాదిరిగా రూ. 30 కోట్లు ఖర్చు చేసి ఉంటే ఎన్నో సీట్లు వచ్చేవి. డబ్బులతో కాకుండా సుభాషిజంతో రావాలని మేము భావిస్తున్నాం. భవిష్యత్ లోనూ అదే విధంగా ముందుకు వెళ్తాం.

"రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి"రామగుండం ఎమ్మెల్యే మా వాళ్లపై గుండాయిజం, రౌడీయిజం చేశాడు.

గెలిచిన మా అభ్యర్థులకు కండువాలు కప్పి వాళ్ల పార్టీలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. కానీ మా వాళ్లు బెదరలేదు. ఎమ్మెల్యే బెదిరింపులకు భయపడలేదు. ఉత్తర తెలంగాణలో సీపీఐ పని ఖతమైంది. వాళ్లు ఒక్క సీటు గెలవలేదు. బీజేపీ ఒక్కటి మాత్రమే గెలిచింది. జాగృతి తరపున 34 మంది పోటీ చేస్తే ఆరుగురు గెలిచారు. అదే బీఆర్ఎస్ నుంచి 60 మంది పోటీ చేస్తే 16 మంది మాత్రమే గెలిచారు. సీపీఐ మాత్రం ఒక్కో చోట ఒక్కొక్కరితో సంసారం అన్నట్లుగా వ్యవహరిస్తోంది. కార్మికుల విషయంలో వాళ్లు పొంతన లేని స్టేట్ మెంట్ చేస్తున్నారు. భవిష్యత్ లో కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల కోసం పనిచేసే వాళ్లనే ప్రజలు గెలిపిస్తారు. గతంలో కార్మికుల హక్కుల కోసం కవిత ఎంతో పోరాటం చేశారు. కానీ కాంగ్రెస్ వచ్చాక ఒక్క బొగ్గు బాయి లేదు. అంతకుముందు 60 వేల కార్మికులు ఉంటే ఇప్పుడు 40 వేలే ఉన్నారు. నైనీ బ్లాక్ కుంభకోణం అనేది కాంట్రాక్టర్ల కొట్లాట. అన్ని పార్టీలు కూడా కార్మికుల కోసం కాకుండా కాంట్రాక్టర్ల కోసం పనిచేస్తున్నాయి. రానున్న రోజుల్లో హెచ్ఎంఎస్, జాగృతి, ఫార్వర్డ్ బ్లాక్ కలిసి కార్మికుల కోసం పనిచేస్తాయి. విలేకరుల సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ సెంట్రల్ కమిటీ మెంబర్ ఆర్ వీ ఆర్ ప్రసాద్, జాగృతి ప్రధాన కార్యదర్శి ఎల్. రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## పురపోరులో 'పొంగులేటి' శ్రీనివాస్ రెడ్డి మ్యాజిక్

**- శీనన్న వ్యూహంతో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ పురపాలికల్లో హస్తం ప్రభంజనం.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి14:-




10 రోజుల్లో.. 249 వార్డుల్లో ప్రచారం.70 శాతం సక్సెస్ రేటుతో 174 వార్డుల్లో గెలుపు. మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) ఒక అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంతన్న అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకున్న ఆయన, తన వ్యూహ చతురతతో ఫలితాలను తలకిందులు చేశారు. కేవలం అంకెలే కాదు.. ఆ అంకెల వెనుక ఉన్న ఆయన కష్టం, ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 10 రోజుల్లోనే అసాధ్యమనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేసి చూపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా..తన సొంత గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలివాటం కాదు.. సునామీ సృష్టించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.

ఏదులాపురం:32 వార్డుల్లో ఏకంగా 24 చోట్ల జయకేతనం ఎగురవేసి సత్తా చాటారు. బికొత్తగూడెం కార్పొరేషన్: సింగరేణి హృదయంలో 22 స్థానాలను కైవసం చేసుకున్నారు.బికల్లూరు, సత్తుపల్లి: కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేశారు. బిఇల్లందు, అశ్వారావుపేట: ఇక్కడ కూడా ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు. బిఓరుగల్లు కోటపై హస్తం జైత్రయాత్ర!రేవంతన్న ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను స్వీకరించిన శీనన్న, అక్కడ కూడా ప్రత్యర్థుల కోటలను బద్దలు కొట్టారు.బిభూపాలపల్లి: అత్యంత కీలకమైన ఈ మున్సిపాలిటీలో 16 వార్డులను గెలుచుకుని పట్టు సాధించారు. బిపరకాల, స్టేషన్ ఘన్‌పూర్: పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలను గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటారు. బిగణాంకాలే సాక్ష్యం: 249 వార్డుల ప్రచారం..174 స్థానాల్లో విజయం!మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 174 స్థానాలను గెలుచుకుంది. అంటే సుమారు 70 శాతం గెలుపు రేటుతో ఆయన 'మోస్ట్ సక్సెస్‌ఫుల్' లీడర్‌గా నిలిచారు. పగలు రేయి ఏకంచేసి ఆయన సాగించిన సుడిగాలి పర్యటనలు, రేవంతన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా ఓట్ల వర్షంగా కురిసింది. మాట ఇస్తే తప్పని నైజంతో, అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో శీనన్న ప్రజాప్రభుత్వంలో తన మార్క్ రాజకీయాలను మరోసారి చాటిచెప్పారు.

## భైరామాల్ గూడ ఫ్లైఓవర్ కి మహాత్మ జ్యోతిబాఫూలే పేరు పెట్టాలి.

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ**

**ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్**

రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి




బిజెపి,బిఆర్ఎస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రెడ్డి సామాజిక వర్గం కావడం మూలంగా బైరామాలు గూడ ఫ్లైఓవర్ కి దివంగత వంగ మధుసూదన్ రెడ్డి పేరు పెట్టడానికి సహకరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తలు. ఆనాడే ఈ దేశంలో విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని చెప్పినటువంటి మహానుభావులు ఆయనకు భారతరత్న ఇవ్వాలి అని అయన ఫోటో కి పూలు వేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.అదేవిదంగా ఎల్ బి నగర్ లోని భైరమాల్ గూడ బ్రిడ్జికి మహాత్మా పూలే పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రజా భవన్ కు మహాత్మ జ్యోతిబాపూలే పేరు పెట్టారని ఎల్బీనగర్లో బీసీ సమాజము బలంగా ఉందని అందుకే ఇక్కడ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం కూడా పెట్టడం జరిగింది. కొందరు వ్యక్తుల పేర్లు పెట్టడంలో కొందరు నాయకులు ఎలాంటి త్యాగం, పోరాటం చేయకుండానే వారి వ్యక్తిగత స్వార్థం కోసము వ్యక్తుల పేర్లు ఫ్లైఓవర్లకు పెట్టాలని తహతలాడుతున్నారు అలాంటి ధోరణి మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, హైదరాబాద్ ఇన్చార్జ్ బావన, మేడ్చల్ మల్కాగిగిరి యువజన సంఘం అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాకాల నరసింహ, సింగం అరుణ్,,ఎన్టీఆర్ నగర్ డివిజన్ అధ్యక్షులు సంపత్ ప్రసాద్, కొత్తపేట డివిజన్ అధ్యక్షులు స్వామి ముదిరాజ్, నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# స్వర్గీయ దామోదర్ సంజీవయ్య జయంతి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లపై రౌండ్ టేబుల్ సమావేశం

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి విజయవాడ, ఫిబ్రవరి 14,** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రివర్యులు దామోదర్ సంజీవయ్య జయంతి సందర్భంగా విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ జరిగింన ఈ కార్యక్రమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ --- దామోదర్ సంజీవయ్య గారు సామాజిక న్యాయ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేశారని గుర్తుచేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగాల క్షీణత కారణంగా ఉపాధి అవకాశాలు ప్రధానంగా ప్రైవేట్ రంగంలోనే ఉన్నాయని, అయితే అక్కడ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల దళితులు, గిరిజనులు, బీసీలు



ఆర్థికంగా వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేసి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.సంజీవయ్య గారి ఆశయాలకు నిజమైన నివాళి అర్పించాలంటే రాజ్యాంగబద్ధ హక్కులను ప్రతి రంగంలో అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కదలి సత్యమూర్తి, రాష్ట్ర ఐటీ సెల్ ఇంచార్జ్ డి మణికంఠ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎస్ వి లక్ష్మణరావు సామాజిక సంస్థల ప్రతినిధులు, యువజనులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన భరతనాట్య కార్యక్రమంలో పాల్గొన్న కళాకారును శాలువులతో సత్కరించారు

# గ్రామ అభివృద్ధికి సహకరించండి సర్పంచ్ కృష్ణవేణి శీను

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. గత కొన్ని రోజులుగా కృష్ణవేణి శ్రీను ఆధ్వర్యంలో సిరిగిరిపురం గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు కొంతమంది వ్యక్తులు అనవసరంగా ఆటంకాలు కల్పిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.అలాగే తమకు సంబంధం లేని అంశాల్లో కావాలని జోక్యం చేసుకుని,తాను, తన కుటుంబ సభ్యులు,గ్రామ పాలకవర్గంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బద్నాం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,కాసుల సురేష్ వాస్తవాలను తెలుసుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.గ్రామ ప్రజల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను విమర్శించకుండా,నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు.గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, ఎవరైనా అవినీతి ఆరోపణలు చేస్తే ఆధారాలతో ప్రజల ముందు చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

గ్రామ యువతను తప్పుదారి పట్టించే రాజకీయాలకు దూరంగా ఉండాలని, గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని గ్రామ ప్రజల తరపున విజ్ఞప్తి చేశారు.

# నేటి తరం జాగ్రత్త... రేపటి భవిష్యత్తు రక్షించండి!

**- స్మార్ట్ ఫోన్ మోజు... చిన్నారుల భవిష్యత్తుకు పెరుగుతున్న ముప్పు - పద్మారావు**
**ఎల్ఐసి & హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్**

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
నేటి సమాజంలో చిన్నారులు మరియు టీనేజ్ వయసు పిల్లలపై స్మార్ట్‌ఫోన్ వినియోగం తీవ్ర ప్రభావం చూపుతోంది.స్కూల్ దశలోనే పిల్లల చేతికి స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులోకి రావడంతో,ఇంటర్నెట్‌లోని అసభ్యకర మరియు అనైతిక కంటెంట్‌కు వారు సులభంగా గురవుతున్నారు.ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలు,ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ వంటి యాప్‌ల ద్వారా నకిలీ ప్రేమ,మోసపూరిత పరిచయాలు పెరుగుతున్నాయి.ఈ పరిచయాల ప్రభావంతో కొంతమంది చిన్నారులు టీనేజ్ దశకు చేరకముందే ఇంటి నుండి వెళ్లిపోవడం



వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.ఇటువంటి పరిస్థితుల్లో వారు చైల్డ్ ట్రాఫికింగ్ వంటి ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి.ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ మరియు ఆయుధాల అక్రమ రవాణా తర్వాత చైల్డ్ ట్రాఫికింగ్ అత్యంత లాభదాయకమైన మరియు ప్రమాదకరమైన చీకటి వ్యాపారంగా మారింది.ఇది చిన్నారుల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేసే దారుణమైన సామాజిక సమస్యగా నిలుస్తోంది. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు అందించే ముందు వాటి వినియోగంపై పర్యవేక్షణ చేయడం అత్యంత అవసరం.పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడటం, వారికి సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కల్పించడం సమాజ బాధ్యతగా గుర్తించాలి.చిన్నారుల భవిష్యత్తును కాపాడడం ప్రతి తల్లిదండ్రి మరియు సమాజం యొక్క ప్రధాన కర్తవ్యమని నిపుణులు సూచిస్తున్నారు.పద్మారావు
ఎల్ఐసి & హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్
సంప్రదించండి:9849138103

# మీర్ఖాన్ పేట వేద క్రషర్ లో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**- పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న గ్రామస్తులు**

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధి మీర్ఖాన్పేట్ లోని వేద క్రషర్ లో ప్రమాదం జరిగింది.గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన రావుల శ్రీశైలం ట్రాక్టర్ తిరగబడడంతో అక్కడికక్కడే మరణించాడు. సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో ట్రాక్టర్ అదుపుతప్పి లోయలో పడిపోయింది. తీవ్ర గాయాల పాలైన శ్రీశైలం తలభాగం చిద్రమైపోయింది. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామస్తులు క్రషర్ వద్ద ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# గో రక్షణే హిందువుల కర్తవ్యం

**- గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్**




**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** ముక్కోటి దేవతల ప్రతి రూపమైన గోవులను రక్షించడమే హిందువుల ప్రధాన కర్తవ్యమని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్, తెలంగాణ గోశాల ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీరామచంద్ర డోంగ్రేజీ మహారాజ్ గోశాలలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు, అధికారులు పూర్తిగా విఫమవుతున్నారని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం గోమాతను రక్షించుకోవాల్సిన అవసరం అందరిపైన ఉందని అన్నారు. గోరక్షా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా మందులు, పశుదాణాను అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ డాక్టర్ గుణీంద్ర బోరా, డాక్టర్ రాజు గౌరు, పారావెట జంగిలి ప్రశాంత్, శ్రీకాంత్, లయన్స ఇంటర్నేషనల్ యానిమల్ వెల్ఫేర్ జిల్లా చైర్మన్ ప్రేమ్ చంద్ మునోత్, జస్మత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ అనాధశ్రమానికి కెఎల్ఆర్ చేయూత

**- అభాగ్యుల గూడు కోసం రూ.10 లక్షల విరాళం**
**- నాదర్ గుల్ గ్రామంలో సమస్యలపై పర్యటన**



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
అభాగ్యుల గూడు కోసం పేదల పెన్నిధి, మాజీ ఎమ్మెల్యే



కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మానవత్వం చాటుకున్నారు. జిహెచ్ఎంసి పరిధి నాదర్ గుల్ డివిజన్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు.నాదర్ గుల్ లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమాన్ని ఈ సందర్భంగా సందర్శించారు. మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వారిని, అభాగ్యులను చేరదీస్తున్న ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరిని అభినందించారు. నూతన భవన నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. కె ఎల్ ఆర్ ట్రస్ట్ నుంచి రూ. 10లక్షల భవన నిర్మాణానికి మెటీరియల్ ఇస్తామని ఛైర్మన్ లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు చెప్పటంతో నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలు, అనాధాశ్రమ నిర్వాహకులు, స్థానిక ప్రజలు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.పేదలకు పండ్లు పంపిణీ చేసిన కేఎల్ఆర్ తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాలు, పేదలు, అభాగ్యులకు సేవ చేసేందుకే కేఎల్ఆర్ ట్రస్ట్ స్థాపించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్ డివిజన్ నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు, అభాగ్యులు, స్థానికులు పాల్గొని లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు.

# మహేశ్వరంలో ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహం వివాదం -- తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
మహేశ్వరంలో మహారాజుల స్ఫూర్తి -- విగ్రహ వివాదంపై చర్చ అవసరం.చివరి రక్తబొట్టు వరకు భారతమాత సేవలో నిలిచి "భారతమాతకు జై -- జై భవాని" నినాదాలతో ధైర్యం, దేశభక్తి,త్యాగానికి ప్రతీకగా నిలిచిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మహారాజు విగ్రహం ఏర్పాటు చేయగా,కొన్ని వర్గాల అభ్యంతరాలతో విగ్రహాన్ని 24 గంటలు కూడా పూర్తికాకముందే తొలగించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు పరస్పర సహకారంతో అదే స్థలంలో తిరిగి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఛత్రపతి శివాజీ మహారాజును ఒక కులానికి,మతానికి లేదా వర్గానికి పరిమితం చేయడం తగదు.ఆయన దేశ సంపదగా నిలిచిన మహానేత.విదేశీ ఆక్రమణల సమయంలో హిందూ దేవాలయాలు ధ్వంసమవుతున్న వేళ,వాటిని రక్షించి పునర్నిర్మించిన చరిత్ర ఆయనది.



రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఉన్న పురాతన,ప్రసిద్ధి గాంచిన శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చారిత్రక ప్రాధాన్యత కలిగిన క్షేత్రంగా గుర్తింపు పొందింది.సుమారు 400 ఏళ్ల క్రితం ఈ ఆలయాన్ని అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది.ఈ ఆలయంలో శివుడు రాజరాజేశ్వరుడిగా, అమ్మవారు రాజరాజేశ్వరిగా భక్తులకు దర్శనమిస్తున్నారు.ఈ దేవస్థానాన్ని ఛత్రపతి శివాజీ మహారాజు దర్శించినట్లు స్థానిక విశ్వాసం.రాజులలో దేవత స్వరూపంగా నిలిచిన మహానుభావుల్లో శ్రీకృష్ణదేవరాయలు మరియు ఛత్రపతి శివాజీ మహారాజు ప్రధానులు.దేశం కోసం వందల యుద్ధాలు చేసి అపారమైన ధైర్యాన్ని ప్రదర్శించారు.అదే స్ఫూర్తితో ఆయన కుమారుడు శంభాజీ మహారాజు కూడా చిన్న వయసులోనే అనేక యుద్ధాల్లో విజయాలు సాధించి చరిత్రలో నిలిచారు.ఇలాంటి మహావీరుల త్యాగాలను స్మరించుకునేందుకు వారి విగ్రహాలను ఏర్పాటు చేసి,వారి స్ఫూర్తిని యువతలో నింపుకోవడం సమాజానికి అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోల్ విలేజ్ కబడి టోర్నమెంట్





**రంగారెడ్డి జిల్లా :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోల్ విలేజ్ కబడి టోర్నమెంట్ లో ముఖ్యఅతిథిగా షేక్ పర్వేజ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడారంగంలో మన తెలంగాణ పేరును జాతీయస్థాయిలో తీసుకువెళ్లాలని ఇలాంటి మంచి కార్యక్రమాలలో ముందంజులో ఆయన ఉంటానని ఎలాంటి అవసరమైన క్రీడా వస్తువులకు సహాయం చేయడానికి ముందంజలో ఉంటానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది సయ్యద్ సుల్తాన్ గారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన మహమ్మద్ ఖాసిం గారికి కృతజ్ఞతలు తెలిపారు. సద్దాం ఖాన్ గారు. శంకర్ గౌడ్ గారు .పాండు రంగారెడ్డి గారు .మరియు తదితరులు పాల్గొన్నారు

# 400 ఏళ్ల చరిత్రకు నిదర్శనం -- మహేశ్వరం

**శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఛత్రపతి శివాజీ విడిది చేసినట్లు చరిత్ర చెబుతోంది**


**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కొలువై ఉన్న పురాతన మరియు ప్రసిద్ధ శివాలయం అయిన శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక,చారిత్రక ప్రాధాన్యత కలిగిన క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.సుమారు 400 సంవత్సరాల క్రితం గోల్కొండ నవాబు తానీషా ఆస్థాన మంత్రులు అయిన అక్కన్న మరియు మాదన్న ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు



తెలుపుతున్నాయి.కోనేరు (శివగంగ) మధ్యలో వెలసిన ఈ ఆలయం ప్రత్యేకతను సంతరించుకుంది.భక్తులు కోనేరును దాటి స్వామివారి దర్శనం చేసుకోవడం ఈ క్షేత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ఇక్కడ పరమశివుడు రాజరాజేశ్వరుడిగా,అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా భక్తుల పూజలందుకుంటున్నారు.పూర్వంలో మాంకాల్ మహేశ్వరం పేరుతో ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో మహా వీరుడు ఛత్రపతి శివాజీ కూడా విడిది చేసినట్లు చరిత్ర చెబుతోంది.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతూ వేలాది మంది భక్తులను ఆకర్షిస్తున్నాయి. హైదరాబాద్ నగరానికి సుమారు 32 కిలోమీటర్ల దూరంలో మహేశ్వరం గ్రామంలో ఉన్న ఈ క్షేత్రాన్ని స్థానికులు "దక్షిణ కాశీ"గా భావిస్తూ అత్యంత పవిత్రమైన క్షేత్రంగా భావిస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

## ప్రేమలేఖ రాసా.. అందుకుంటవా?



సినిమాల్లో తప్ప లవ్ లెటర్లు ఎలా వుంటాయో నాకు చాలా రోజుల వరకూ తెలియదు. మా నాన్నకు ఊరిలో ఉన్న మంచి పేరుకో, మేము మగపిల్లలతో ఎక్కువ చనువుగా ఉండకపోవడంతోనో, మరెందుకో తెలియదు గానీ, మాకెప్పుడూ ప్రేమలేఖలు రాలేదు. మా క్లాస్‌మేట్స్‌లో కూడా ఎవరికీ ప్రేమలేఖలు వచ్చిన దాఖలాలు లేవు.

మేము చూసిన కొన్ని సినిమాల్లో హీరోయిన్‌కి ప్రేమలేఖ ఎవరైనా ఇస్తే.. వెంటనే పరపరా చింపి ఇచ్చినవాడి ముఖాన్నే ముక్కలు చేసి విసవిసా నడిచి పోవడమో, అతని చెంప చెళ్లుమనిపించడమో, ప్రిన్సిపాల్‌కి రిపోర్ట్ చేయడమో జరిగేది. అందుకని ప్రేమలేఖ అంటే అదేదో చాలా తప్పు విషయం అన్న ముద్ర పడిపోయింది. మరికొన్నేళ్లకు చలం 'ప్రేమలేఖలు' పుస్తకం చదివాకనే 'ప్రేమలేఖలు ఇంత బాగా కూడా రాయొచ్చా? వాటికి ఇట్లా సాహిత్య విలువ కూడా వుందా?' అనే భావన కలిగింది.ఇంతకూ విషయమేమిటంటే మా అక్క వాళ్ల క్లాసులో వెంకటేశ్వర్లు అనే పిల్లగాడు వుండేవాడు. అతడు తెలివైన విద్యార్థి. టెంత్ అయిపోగానే ఇంటర్ కోసం వరంగల్‌లో కాలేజీలో చేరాడు. అతనో ప్రేమలేఖ రాశాడు. ఎవరికో కాదు, మా కజిన్‌కే! మా ఇద్దరు కజిన్స్ నా కంటే పెద్దవాళ్లే అయినా, నా తరువాత క్లాసులో వుండేవారు. అందులో సరళక్క చాలా ఆకర్షణీయంగా, ఉత్సాహంగా వుండేది. అందరితోనూ హుషారుగా మాట్లాడుతూ వుండేది. వాళ్ల మేనమామల్లో ఇద్దరు హైదరాబాదులో వుండడం వల్ల తను సెలవుల్లో హైదరాబాదుకు వెళ్లేది.నేను ఇంటర్ లో చేరిన కొత్తలో ఓసారి సరళక్క హైదరాబాదులో నేనున్న యింటికి వచ్చింది. నాయనమ్మ ముందే నాతో 'రేపు సెలవే కదా, మా మామయ్య వాళ్లింటికి రావే రమా!' అని 'రేపు పంపించండి నాయనమ్మా!' అనడిగింది. 'దానిష్టం' అన్నది నాయనమ్మ. మొత్తానికి నేను వెళ్లిన కొద్దిసేపటికి సరళక్క నాతో 'మనం పబ్లిక్ గార్డెన్‌ల జూ పార్క్‌కు పోదామనే?' అనడిగింది. 'ఎందుకు?' అన్నాను నేను. కాస్సేపటికి 'నాకొక ఉత్తరం ఒచ్చిందే!' అని చాలాసేపు తటపటాయించి ఉత్తరం చూడమని నాకిచ్చింది. అది ఇలా ఉంది.'మై డియర్! నేను హైదరాబాదుకు వచ్చాను. మనం ఎక్కడో ఒక దగ్గర కలుసుకుని మాట్లాడుకోవాలి కదా! నువ్వు పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న జూ పార్క్ దగ్గరికి వచ్చే ఆదివారం మూడింటికి వస్తే మాట్లాడుకోవచ్చు. నువ్వు మీ ఇంటికి ఏవైనా పంపించాలంటే అక్కడికి తీసుకొస్తే నేను తీసుకపోయి ఇవ్వగలను. నీ ఫోటో చాలా బాగుంది. నువ్వు నవ్వుతుంటే శానా అందంగా వున్నావు. ఇంకా ఎన్నో మాట్లాడేవి వున్నాయి. మరి పింక్ డ్రెస్సు గానీ, బ్లూ డ్రెస్సు గానీ ఏసుకొని రా. ఎదురు చూస్తుంటా. తప్పక రావాలి.– ఇట్లు వెంకట్.'వెంకట్ ఎవరే!' అన్నాను మొదటి సారి ప్రేమలేఖను చూసిన థ్రిల్ లో. 'ఓహో! ఇంతేనా? ఇదేదో బ్రహ్మపదార్థం అనుకున్నా మొన్నటిదాకా!' అని మనసులో అనుకున్నాను. 'గదెనే! సంధ్యక్క వాండ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు! 'తను అక్క కంటే కూడా పెద్దదే అయినా అక్కను సంధ్యక్క అనే పిలిచేది. 'గాయినె నీకెట్ల పరిచయం? అయినా గూడా మీ మామయ్య వాండ్ల అడ్రస్ ఆయినెకు ఎట్ల తెలిసింది? నువ్వు గిన ఇచ్చినవా?' అడిగాను. 'ఏహె! నేనెందుకిస్త? మా తమ్ముడు గిన ఇచ్చిండుగావొచ్చు!' అన్నది. ఆ తమ్ముడయినా ఎందుకు ఇవ్వాలో నాకేమీ అర్థం కాలేదు.

'మరి నువ్వు ఫొటోల మస్తు అందంగ ఉన్నవని రాసిండు గద! నీ ఫోటో ఆయినకు ఎట్ల పోయింది? అయినా మనం టెంత్‌ల బోర్డు ఎగ్జామ్స్‌కు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు దిగుతం గదా! అవ్వి నవ్వుకుంటు ఎందుకు దిగుతం? అందరికి ప్రభాకర్ ఫొటో స్టూడియో వెంకట నారాయణ ఒక్క తీరుగనే మొకమంత ముడుచుకున్నట్టు తీస్తడు గద! ఇది వేరే ఫొటోనా' అని కూడా అడిగాను. 'ఏమో! నా ఫోటో ఎట్ల పొయ్యిందో గూడ తెలుస్త లేదు' అంది.

వెంకట్ ఎవరే!' అన్నాను మొదటి సారి ప్రేమలేఖను చూసిన థ్రిల్ లో. 'ఓహో! ఇంతేనా? ఇదేదో బ్రహ్మపదార్థం అనుకున్నా మొన్నటిదాకా!' అని మనసులో అనుకున్నాను. 'గదెనే! సంధ్యక్క వాండ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు! 'తను అక్క కంటే కూడా పెద్దదే అయినా అక్కను సంధ్యక్క అనే పిలిచేది. 'గాయినె నీకెట్ల పరిచయం? అయినా గూడా మీ మామయ్య వాండ్ల అడ్రస్ ఆయినెకు ఎట్ల తెలిసింది? నువ్వు గిన ఇచ్చినవా?' అడిగాను. 'ఏహె! ఎటికి రావొద్దని, లేకపోతె మీ మామయ్య తోనే చెప్పియ్యొచ్చు"అంతేనంటవా.? ఏమోనే.. నీకున్నంత ధైర్యం నాకు లేదు.' 'సరే గాని, నువ్వేమనుకుంటున్నవు?' అన్నాను. 'నీకు ఇష్టమేనా? ఇంట్రెస్టుందా?'వెంకట్ ఎవరే!' అన్నాను మొదటి సారి ప్రేమలేఖను చూసిన థ్రిల్ లో. 'ఓహో! ఇంతేనా?నేనెందుకిస్త? మా తమ్ముడు గిన ఇచ్చిండుగావొచ్చు!' అన్నది. ఆ తమ్ముడయినా ఎందుకు ఇవ్వాలో నాకేమీ అర్థం 'మరి నువ్వు ఫొటోల మస్తు అందంగ ఉన్నవని రాసిండు గద! నీ ఫోటో ఆయినకు ఎట్ల పోయింది? అయినా మనం టెంత్‌ల బోర్డు ఎగ్జామ్స్‌కు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు దిగుతం గదా! అవ్వి నవ్వుకుంటు ఎందుకు దిగుతం? అందరికి ప్రభాకర్ ఫొటో స్టూడియో వెంకట నారాయణ ఒక్క తీరుగనే మొకమంత ముడుచుకున్నట్టు తీస్తడు గద! ఇది వేరే ఫొటోనా' అని కూడా అడిగాను. 'ఏమో! నా ఫోటో ఎట్ల పొయ్యిందో గూడ తెలుస్త లేదు' అంది.

'మరేం జేస్తవు ఇప్పుడు? పబ్లిక్ గార్డెన్‌కు పోతవా?' అన్నాను. 'కాదే! నాకస్సలు ఏం జెయ్యాల్నో అర్థమయిత లేదు. మనిద్దరం పొయ్యి గాయినకు జెప్దామా! గిట్ల లెటర్లు రాయొద్దని! మా ఇంట్ల తెలిస్తే తిడ్తరని!"గా దానికి త్కడిదాంకా పొయ్యి చెప్పుడు ఎందుకు? పోకుంటె అయిపాయె! చూసి చూసి ఎల్లిపోతడు"కాదే, అడ్రెస్సు పట్టుకోని ఇంటికొస్తె ఎట్ల? మా మామయ్య, అత్తయ్య, అందరుంటరు. నాకు భయమైతుందే!' 'ఒస్తే చెప్పొచ్చు.. ఇట్ల ఇంటికి రావొద్దని, లేకపోతె మీ మామయ్య తోనే చెప్పియ్యొచ్చు"అంతేనంటవా.? ఏమోనే.. నీకున్నంత ధైర్యం నాకు లేదు.' 'సరే గాని, నువ్వేమనుకుంటున్నవు?' అన్నాను. 'నీకు ఇష్టమేనా? ఇంట్రెస్టుందా?'వెంకట్ ఎవరే!' అన్నాను మొదటి సారి ప్రేమలేఖను చూసిన థ్రిల్ లో. 'ఓహో! ఇంతేనా? ఇదేదో బ్రహ్మపదార్థం అనుకున్నా మొన్నటిదాకా!' అని మనసులో అనుకున్నాను. 'గదెనే! సంధ్యక్క వాండ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు! 'తను అక్క కంటే కూడా పెద్దదే అయినా అక్కను సంధ్యక్క అనే పిలిచేది. 'గాయినె నీకెట్ల పరిచయం? అయినా గూడా మీ మామయ్య వాండ్ల అడ్రస్ ఆయినెకు ఎట్ల తెలిసింది? నువ్వు గిన ఇచ్చినవా?' అడిగాను. 'ఏహె! నేనెందుకిస్త? మా తమ్ముడు గిన ఇచ్చిండుగావొచ్చు!' 'మరి నువ్వు ఫొటోల మస్తు అందంగ ఉన్నవని రాసిండు గద! నీ ఫోటో ఆయినకు ఎట్ల పోయింది? అయినా మనం టెంత్‌ల బోర్డు ఎగ్జామ్స్‌కు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు దిగుతం గదా! అవ్వి నవ్వుకుంటు ఎందుకు దిగుతం? అందరికి ప్రభాకర్ ఫొటో స్టూడియో వెంకట నారాయణ ఒక్క తీరుగనే మొకమంత ముడుచుకున్నట్టు తీస్తడు గద! ఇది వేరే ఫొటోనా' అని కూడా అడిగాను. 'ఏమో! నా ఫోటో ఎట్ల పొయ్యిందో గూడ తెలుస్త లేదు' అంది. అని అడగడం అప్పట్లో తెలియదు.'ఛీ ఛీ! నేనేం అనుకుంట! నాకసలు బాగ కోపమొస్తుంది' అంటూ మళ్లీ తనే 'రమా! నాకొక హెల్ప్ చేస్తవానే ప్లీజ్!' అడిగింది. చెప్పమన్నాను. 'పెదనాయనకు ఈ సంగతి చెబ్దామానే! మా నానకయితె కోపమొస్తది. పెదనాయిన ఏమనడు. వెంకటేశ్వర్లును పిలిపిచ్చి మందలిస్తడు. ఈ లొల్లి వుండదు. అయితే, లెటర్ నాకొచ్చిందని కాకుండ నీకొచ్చిందని చెబ్దాం. సరేనా!' అంది. పెదనాయన అంటే మా నాన్న. 'సరే..మా నానకే చెప్పుదాం తియ్యి, నువ్వు పరేషాన్ గాకు. నాకు ఒచ్చిందని చెప్పుడు ఎందుకు? నీకు లెటర్ ఒచ్చిందంటే మటుకు నాన అడుగడా మళ్ల ఊరికి పోయినపుడు చెబ్దాం' అన్నాను. వెంకటేశ్వర్లు ఎందుకు సరళక్క విషయంలో ఇంత చొరవ చేశాడో, ఒక్క ఉత్తరానికే తను ఎందుకు ఇంత భయపడుతోందో అర్థం కాలేదు నాకు. 'అహ.. అట్ల గాదులే! నా పేరు బయిటికి రావొద్దని!' అన్నది. మన తప్పే లేనప్పుడు భయపడ్డం ఎందుకు అనిపించింది. అయినా మా నాన్న అతన్ని పిలిచి 'అట్లా ఉత్తరాలు రాయొద్దు, తప్పు' అని చెబుతాడు, అంతే! అనుకున్నాను. కానీ, ఆ విషయం అంత చిన్నగా పోలేదని తరువాత తెలిసింది.

# తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి

**- ఆచార్య లక్ష్మణరావు**

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి నల్గొండ**

తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు మరియు అభివృద్ధి లో మేధావులు రచయితలు, సాహిత్య కారుల పాత్ర అనే అంశంపై తెలంగాణ గ్రంథాలయ సంఘం మరియుప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నల్లగొండ గ్రంథాలయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా డిగ్రీ కళాశాలలో ఒకరోజు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య లక్ష్మణరావు , గౌరవ అతిథి డాక్టర్ గోన రెడ్డి గారు, మరొక అతిథి డాక్టర్ బెల్లి యాదయ్య , తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డా. రవికుమార్ చేగోని, గాద వినోద్ రెడ్డి, అతిథులు గా పాల్గొన్నారు. ఆచార్య లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు నెలకొల్పాలని, గ్రామాలలో వసూలు చేస్తున్న గ్రంథాలయ పన్నును విధిగా గ్రంథాలయానికి కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాలు గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, స్వచ్ఛందంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. డాక్టర్ గోనారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ డాక్టర్సహాయ సహకారాలు కావాలని ప్రభుత్వాల నుంచి సహకారం అందిస్తేనే గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడతాయని తెలుపుతూ కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ తరపున గ్రంథాలలకు సహకారం



అందిస్తామని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం పాలసీలో చదివే అలవాటు పెంపొందింపజేయాలని నివేదిక తెలియజేసింది అన్నారు. ఆచార్య బెల్లి యాదయ్య మాట్లాడుతూ ఉన్నతుల సహకారంతో స్వచ్ఛంద గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, వీధి వీధినా గ్రంథాలయాలు, కమ్యూనిటీ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని గ్రంథాలయ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. గ్రంథాలయాలు నాలుగు కాలాలపాటు వర్ధిల్లాలి అంటే పాఠశాలలలో పౌర గ్రంథాలయాలలో క్రింద పాలకుల నియామకం చేపట్టాలి. డా. రవి కుమార్ చేగొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం చైతన్యవంతమైనదని ఈ ప్రాంతంలో గ్రంథాలయాలు స్వాతంత్రానికి ముందు ఏర్పాటు చేయబడ్డమని అలాంటి గ్రంథాలయాల ఏర్పాటు సంస్కృతి ఇప్పుడు పునర్వికాసం చెందాలని కోరారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ రాజారామ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థినీలలో తరచుగా గ్రంథాలయాల వినియోగం చేసుకోవాలని తద్వారా తమ యొక్క జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తెలంగాణలో గ్రంథాలయ ఉద్యమం బలోపేతం అవుతున్నదని దానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని, పాఠశాలల్లో కళాశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తూ యువతలో పుస్తక పటనాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవి మూనాస వెంకట్, సుధారాణి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మే రెడ్డి యాదగిరి రెడ్డి, ఎలికట్ట శంకర్, డాక్టర్ హస్సేనా, అంబటి వెంకన్న, కస్తూరి ప్రభాకర్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి వట్టికూటి వెంకటేశ్వర్లు, పగడాల నరేందర్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ లక్పతి, మోత్కూరు శ్రీనివాస్, పడిశాల నాగరాజు, బుచ్చిరాములు, రాజగౌడ్ , పల్లె సతీష్, డా. బేబీ కుంజ, భావన ఋషి రచయితలు కవులు , కళాకారులు గ్రంథ పాలకులు, గ్రంథాలయ శాస్త్ర విద్యా, పరిశోధకులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

**- ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి**

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్**

**- 17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్‌జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు,జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన



అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ, పీఆర్జీఐరి జిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# 15 రోజుల క్రితం పనిలో చేరాడు - అదును చూసి రూ.కోటి కొట్టేశాడు!

**హైదరాబాద్:** ఇటీవల కాలంలో ఇంట్లో పని మనుషులుగా చేరి ఆపై చోరీలకు పాల్పడుతున్న వారి సంఖ్య బాగా పెరిగిపోతుంది. ఈ కేసుల్లో ఎక్కువగా ఇతర దేశస్థులే ఉంటున్నారు. తక్కువ వేతనానికి వస్తున్నారు కదా అని యాజమానులు వెనకా ముందు ఆలోచించకుండా పనిలో పెట్టుకుంటున్నారు. నమ్మి ఇంట్లోకి రానిస్తే యాజమానులు లేని సమయం చూసి ఇంటికే కన్నం వేస్తున్నారు. తాజాగా జూబ్లీహిల్స్‌లో ఓ ఇంట్లో చోరీ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

ఇంట్లో వంట సహాయకుడిగా చేరి : వివరాల్లోకి వెళితే రవీంద్రశర్మ అనే వ్యాపారి కుటుంబం జూబ్లీహిల్స్‌లోని నందగిరి హిల్స్‌లో నివాసం ఉంటోంది. నాలుగు అంతస్థుల భవనంలో రవీంద్రశర్మ, అతని భార్య, కుమారుడు, కోడలు, మూడు నెలల వయసున్న మనుమరాలు ఉంటున్నారు. ఆ ఇంట్లో నలుగురు పనిమనుషులు కూడా ఉన్నారు. ఈ ఏడాది జనవరి 18న సహాయ వంట మనిషిగా నేపాల్‌కు చెందిన భూపేందర్ షాహీ అలియాస్ భువన్ అనే వ్యక్తి పలో చేరాడు.

నేపాల్‌కు చెందిన జబిన్‌చాంద్ ధనవంతుల ఇళ్లలో చోరీలే లక్ష్యంగా భూపేందర్ షాహీ అనే వ్యక్తిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. అతనికి పని ఇప్పించాలని మదన్ అనే వ్యక్తిని సంప్రదించాడు. రవీంద్రశర్మ ఇంట్లో వంట మనిషి పని ఉందని మదన్ చెప్పడంతో భూపేందర్ షాహీని 15 రోజుల క్రితం రవీంద్రశర్మ ఇంట్లో పనిలో చేర్పించాడు. విధుల్లో చేరిన భూపేందర్ షాహీ యజమాని ఇంట్లో నగదు, నగలపై కన్ను వేశాడు. ఈ క్రమంలోనే చోరీకి పథకం వేశాడు.పక్కా స్కెచ్? వేసి బంగారు నగలు కొట్టేసి : ఈ నెల 5న రవీంద్రశర్మ కుటుంబంతో సహా బయటకు వెళ్లడంతో భూపేందర్ షాహీ తన పథకాన్ని అమలు చేశాడు. కూల్ డ్రింక్‌లో నిద్ర మాత్రలు కలిపి వాచ్‌మెన్, ఇద్దరు పనిమనుషులను స్పృహ తప్పేలా చేసి వారిని తాళ్లతో బంధించాడు. తన ఇద్దరు స్నేహితులు కృష్ణచాంద్, కమల్‌చాంద్‌లను పిలిచి లాకర్?ను బద్దలు కొట్టి బంగారు,




వజ్రాభరణాలను మూట కట్టాడు. మరో అల్మారా తెరిచేందుకు ప్రయత్నించగా ఈలోపు యజమాని కోడలు వచ్చిన అలికిడి అయింది. దీంతో ముగ్గురు నిందితులు పారిపోయారు. విషయం తెలుసుకున్న మామ రవీంద్రశర్మ భార్యతో కలిసి ఇంటికి చేరుకున్నాడు. పైకెళ్లి చూడగా వంట మనిషి రాకేశ్ అచేతన స్థితిలో కనిపించాడు. వాచ్‌మెన్ నాగేశ్వరరావు అపస్మారక స్థితిలో ఉన్నాడు. అతని రెండు చేతులు టవళ్లతో కట్టేసి ఉన్నాయి. మూడో అంతస్థులోని రవీంద్ర శర్మ కుమారుడు శుభమ్ పడక గదిలోకి వెళ్లి చూడగా లాకర్?ను పగులగొట్టి వజ్రాభరణాలు అపహరించుకుపోయినట్లుగా గుర్తించారు.

ఇద్దరు నిందితుల అరెస్టు : వ్యాపారి రవీంద్రశర్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో దొరికిన సెల్‌ఫోన్ విశ్లేషణ ద్వారా పోలీసులకు కొన్ని కీలక ఆధారాలు లభించాయి. వాటి ఆధారంగా పోలీసులు ముంబయికి వెళ్లగా నిందితులు అప్పటికే అక్కడి నుంచి నేపాల్ వెళ్తున్నట్లు గుర్తించారు. పోలీసులు నేపాల్ సరిహద్దుల్లోనే భూపేందర్ షాహీ, కృష్ణచాంద్?లను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడిని నగరంలోనే అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి కోటి రూపాయలకు పైగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

పరారీలో సూత్రధారులు : ఈ కేసులో ప్రధాన సూత్రధారి జబిన్ చాంద్, బీమ్లాల కోసం పోలీసులు గాలిస్తున్నారు. నేపాల్‌కు చెందిన జబిన్ చాంద్, బీమ్లా అనే మహిళతో కలిసి కొన్నాళ్లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. గతంలో పని మనిషిగా చేరి ఇళ్లలో చోరీలు చేసిన చరిత్ర జబిన్ చాంద్‌కు ఉంది. ప్రస్తుతం వాళ్లు నేపాల్‌లో ఉండడంతో ఇక్కడకు రప్పించే మార్గాలను పోలీసులు అన్వేషిస్తున్నారు. భూపేందర్ షాహీ, కృష్ణ చాంద్, కమల్ చాంద్‌లతో పాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ఐదుగురిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా పని మనిషిని పెట్టుకోవాలనుకునే ముందే వారి గురించి ఆరా తీయాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పనిలో పెట్టుకోవాలనుకున్న వ్యక్తి ఆధార్ కార్డుతో హ్యాక్ ఐ యాప్‌లో దరఖాస్తు చేసుకుంటే పదిరోజుల్లో నేర చరిత్ర వివరాలు అందిస్తామని పోలీసులు చెబుతున్నారు.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR R R DIST., TELANGANA,
Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876